731) దేసాక్షి / బిలహరి

ప॥ ఇతనికంటే నుపాయ మిక లేదు । మతిలోననున్న వాడు మర్మ మిదే సుండీ ॥

చ॥ ఇన్నిలోకసుఖములు ఇంద్రియప్రీతులే । తన్ను గనినతల్లిదండ్రి తనుపోషకులే ।
కన్ను లెదిటిధనాలు కారణార్థములే । వున్నతి నిష్టార్థసిద్ధి కొక్కడే దేవుడు ॥

చ॥ కలదేవత లిందరు కర్మఫలదాతలే । లలి విద్యలెల్ల ఖ్యాతిలాభపూజలకొరకే ।
పలుమంత్రములెల్లను బ్రహ్మలోక మీసందివె । వొలిసి ఇష్టార్థసిద్ధి కొక్కడే దేవుడు ॥

చ॥ అనుదినరాజసేవ లల్పార్థహేతులే । కొనగల్పవృక్షమైన గోరినవిచ్చేటిదే ।
ఘన శ్రీవేంకటేశుడు కల్పించే జీవుని గావ । వొనర నిష్టార్థసిద్ధి కొక్కడే దేవుడు ॥